M. R. Ry.,

Reg. No. M. 2580.
వంశరం చందా రు. 4-0-0 లు.




నెల్లూరుజిల్లా జమీందారీ రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము ౧ | ఆదివారము | 8-6-1930 | నెల్లూరు. | సంచిక ౧౨

## ముల్లు—మొగ్గ.

—

బాలికుడు.

—

మానవమానసిక ప్రవృత్తికి యాలం వెర్రి మూలబీజం, ఇది ఒక్కొక్క కాలంలో ఒక్కొక్క రూపాన్ని దాలుస్తుంటుంది. యీ జిల్లాలో యిప్పుడు అరవిందయోగి ఆశ్రమం యీ అర్థంగాని శాస్త్రీయమైన విచ్చికి గమ్యం అయింది.

• • •

బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారు చిన్నతనము నాటే మనసులో ప్రవేశించిన ఆధ్యాత్మిక వాసన ప్రాబల్యంచేత పరిణతబుద్ధులైనారు. సత్యాన్వేషణకు ఆవేదనపడి మనశ్శాంతిని గోల్పోయినారు. లోకవృత్తులు చెలిసి కావలసినప్పుడు ఉపయోగించి యితర కాలంలో రోజాద వాసమాధిలో ఏకాగ్ర ఆనందించుకొనుచుండేవారు.

• • •

అనుదినసాధన వీరిని అడుగడుగు పైకి ఎత్తుకొనిపోతుండేది! యీ మానసిక అభివృద్ధి అప్పుడప్పుడూ వారితో భాషించేవారికి గోచరించేది. ఈ సుకృతయోగపు పెంపుకు అరవిందయోగిని అనురక్తితో, ముక్తివాంఛా పరతంత్రుడై దరిని కాంతినిపొందుచుండినారు. అచట పరిస్థితులన్నియు పరిపోషకపోయినను సర్వవిధములా ఆయన అభివృద్ధికి పురుద్భేరి తావలమైంది.

• • •

ఆత్మాన్వేషణ పరతంత్రుడగుటచే చంద్రశేఖరరెడ్డి యితరులు ఆత్మసాక్షాత్కారమును నిర్లో ధిస్తే సర్వకోపముతో తిరుగబడేవారు. దీనివల్లనే రాజకీయములందు కర్తవ్యధారణయందు అరవిందయోగి నిబంధనలను అరవిందసోదరుడు పిల్లలబ్రహ్మచారి ప్రముఖులై తిరుగుబాటుచేసినారు.

• • •

ఇక శేఖరయ్య మంచిపేరుమీదజరిగిన వ్యాపారంమాడండి! పాలుకు రెండుమాసముల జరిగే దర్శనాలు మనజిల్లా పాలచెంగాయిచీరలవారు చిన్నలు పెద్దలు పోలీసులకు కన్నంకలిగేటట్లుగా యాత్రికులు చేసినందేశత్తనం, దీనివల్ల బడబ్రహ్మశ్రీ కన్యక ప్రకారంగాక కన్యానియమ్ముల ప్రకారం అభిప్రాయాల నూర్పుకొనేవారికి ప్రాపుకోరకడం అయింది.

• • •

భామ్యేవారు అచట సంగతుల బయట చెప్పరాదని ప్రమాణంచెయ్యాలట! అరవిందుడు మాట్లాడడు: కనపడడు మాతమాత్రం (పాల్ రిచర్డు అను పరాసు తత్వవేత్త భార్య. అరవిందయోగికి శిష్యకోటికిమధ్య భాషాకారి.) సమస్కారాలు గ్రహిస్తుంటుంది. యీ దుర్భేద్య రహస్యమేమిటో!

* * *

ఇప్పుడు రాజకీయములలో పాల్గొనకుండుటయేగాక ఉద్యమానికి ఏవిధమైన సహాయం చేయరాదని ఆత్మస్వాతంత్ర్యాన్ని భోధించే యాశ్రమంవారు మనోలినీవలె నిరంకుశపాలనను సాగిస్తున్నారట! ఇది అంతా మన జిల్లాలోని ఒక ధనికుడగు యువకునికి మూళలోనికి ప్రవేశించారు! కాంగ్రెసు ప్రచారానికి మోటారు యివ్వరాదని చందాలు యివ్వరాదని పుదుచేరినుండి వ్రాశారట! ఇక సేవలో 10 ఏండ్లవాటి ఖద్దరు వ్రతాన్నికి విసర్జన చెప్పతారంట! ఇదే దీనిలో రుచిఅయిన భాగం.

* * *

దీనికంతకు కారణం యీ యువకునికి యీ భావాలు అతీతంచేసినట్లున్నది. పర్యంగాని మన స్థితికిజోకు కృష్ణసాధ్యము సూచినది. అచట!

* * *

యీ సారధి గాంధికోండవాత్తి 20 వేలను పల్లిపాటితో స్వంతమ్ముగా కొల్లబెట్టిన నేలకట కృష్ణ! వీరి తండ్రిగారన్నట్లు యీ వాసనమూర్తికి అవసరాశిగాని అభిప్రాయాలు లేవు! ధనవంతు స్నేహితులనిపించుకోవాలని, పుష్కలమైన భోగవానికి వర్ణనకతీతక ప్రయత్నిస్తారు! వానికి మదనిచ్చి అవరవానికిచేస్తారు! ఖర్చుచోట్ల విపరీతంగా సాగుతూ అదే వాలుక్కలో హృదయకళంకులేక వానినే అపహాస్యపాల్తస్తారు. మంచికి చెక్కూ రెంటికీ అసంతోషముగా అబద్ధాలుచెప్తారు! సూత్రాలు యీ యువకులేవు! పల్లిపాకులో ధనమైపోయి—గ్రామాలలో పాల్గిలుబెట్టి ఆశ్రమం పల్లెసకంపవాగానే "మాభూతి" ని ప్రపన్న భామలో తిక్కుతూ అరవిందుని ఆవాహనం చేయప్రారంభించారు! అచట శేఖరయ్య చెట్టునీడలో చేరాడు. పుదుచేరిలోగూడా ఎన్నో దినాలుండలేదు. అప్పుడు సుభాజ్యుడు అరవిందుడు నచ్చకొక్కడి ఈకరవటం తేలుకుమారికి యీ యువకు వహాతం.

* * *

ఆశ్రమవాసి అయ్యో ప్రపంచవాసనలు వదలకున్నాడట! మోక్షాను పెనుగుకు వింతబాబులు మారకు కావాలని వ్రాస్తారు. ఇంకా పోటలు మీ నేజకుపనిచేస్తారు! ఇదే కృష్ణుని "నిష్కేవల బ్రహ్మ పకావలం బనగతి క్రీడించు యోగీంద్రు మహాశ్వర."

* *

మాకు ఉపన్యాసిన బాబులుమాడగానే కర్త గుణగణాలు కనుగొంటుందంట! అందుచేతనే కొందరు యువకులు వక్కం నిరాకరింపబడినదని కృష్ణయ్య పెంపుబలాలు, ఇదే నిజమైతే నరకంలో గూడ చోటులేని కృష్ణయ్య ఖద్దరులోవుండగా మాకు కనుక్కోలేకపోవడం విచిత్రంగావుంది. అసత్యముపలికిన వయనాలు!!

# రెండు క్రొత్త ఆర్డినెంసులు.

పికెటింగు, పన్నులనిరాకరణ ప్రబోధములను నిరోధించుట.

రాజప్రతినిధి ఇర్విన్ ప్రభువు నూతనముగ రెండు క్రొత్త ఆర్డినెంసులను ప్రకటించిరి. ఒకటి పన్నులు కట్ట వద్దని బోధించువారిని శిక్షించుటకు, రెండవది పికెటింగు ప్రభుత్వోద్యోగుల బహిష్కారము మొదలగువాటిని నిరోధించుటకు ప్రవేశ పెట్టబడినది.

అన్‌లాఫుల్ ఇన్‌స్టిగేషన్ ఆర్డినెంసు.

మొదటిది అశాస్త్రీయ ప్రేరేపణ ఆర్డినెంసు. కాంగ్రెసువారి విధానము పన్నుల నిరాకరణమునకు మరలింపనుండుట చేత ఆయుద్యమమును అణచుటకు ఇది ప్రవేశ పెట్టబడినది. ఒకడు ఏవిధముగ ఇందు పాల్గొన్నను దీనికిలోబడును. సామాన్య పరిస్థితులలో ఇది జమీందారీ యిలాకాకు అనువర్తించదు. పత్రికలు, ముద్రణాలయములు మొదలగువాటికి గూడ ఇది చెందును.

దీనిక్రింద శిక్షనుగాని, జరీమానానుగాని లేక రెంటినిగాని విధించవచ్చును.

అన్‌టి ఇన్‌టిమిడేషన్ ఆర్డినెంసు.

రెండవది భయపెట్టుటను నిరోధించుటకు దీనివలన కల్లుఅంగళ్ళు విదేశవస్త్రదుకాణముల దగ్గర యిప్పుడు కాంగ్రెసువారు చేయుచున్న పికెటింగు నేరమగును. మరియు ఏవిధముగానైన ప్రభుత్వోద్యోగులను బహిష్కరించుటగూడ యీరెండవ ఆర్డినెంసుక్రిందకు వచ్చును. పోలీసుల పరచగలవ్యక్తి అంగళ్ళదగ్గర తిరుగాడుచుండినను, అట్టిసంఘములు సమీపమునందుండినను ఇందుచేరగలవు. ప్రభుత్వోద్యోగుల బహిష్కరించినను, దానికి తోడ్పడినను గూడ శాసనముక్రింద నేరమగును.

దీనిక్రింద 6 నెలల శిక్షగాని జరిమానాగాని, లేక రెంటినిగాని విధించవచ్చును.

ఇప్పుడు యీరెండు ఆర్డినెంసులో బొంబాయిరాష్ట్రమున అమలులోనికి వచ్చినవి.

కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వమైనను యివి అవసరమని తలంచిన తమతమ గజెటునందు ప్రకటించిన వెంటనే ఆయా రాష్ట్రములందుగూడ ఇవి అమలులోనికి వచ్చును.

ఇవి సిమ్లాయందు కూడిన వైస్రాయి కార్యనిర్వాహక సభయందు దీర్ఘచర్చ జరిగినంతరము అంగీకరింపబడినవి. పార్లమెంటు ప్రభువులసభలో పీలు ప్రభువుగారు సూచించినట్లు కాంగ్రెసు సంఘములే అశాస్త్రీయములని ప్రకటింప యోచించినట్లును చివరకు ఆర్డినెంసులను ప్రవేశపెట్టినట్లును ల్యాంకాషైరు వర్తకుల ప్రీతికొరకు వీటిని ప్రవేశపెట్టినట్లును హిందూపత్రిక సిమ్లావిలేఖరి వ్రాయుచున్నారు.

## ఆత్మగౌరవముగల ఒక మునసబు రాజీనామా.

దేశసేవకులకు ఆతిథ్య మొసగినందులకు శిక్ష.

[కోటపోలూరు గ్రామమునసబు బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు కాంగ్రెసు ప్రచారకులు శ్రీమతి పొనకా కనకమ్మ మొదలగువారికి అతిథిసత్కారములు గావించినందులకు అధికారులు వారినిసస్పెండుచేయగా వారు త్యాగపత్ర మొసంగిరి. "దేశమునకై ప్రాణత్యాగముగావింప సంసిద్ధులైయుండి, పడరానిపాట్లు పడుచున్నవారిని వాకిటవస్తుపెట్టి ఏమానవుడు భుజింపగలడు? తన యిష్టమైనవారికి తిండిపెట్టుస్వాతంత్ర్యములేని యీపని ఎవరికి కావలయు" నని ఆత్మగౌరవముగల సబ్‌కలెక్టరుకు జాబు వ్రాసిరి.]

మహాశయా:—

నేను యీనెల తే 19 దిన సత్యాగ్రహులకు ఆతిథ్య మొసగితి ననిన్ని అట్లొసగినందులకు యెందుకుగాను కఠినచర్య పుచ్చుకొనగూడదో తెలుపవలసినదని సూళ్ళూరుపేట డిప్టీతహశీల్దారుగారు అడిగినందుకు నేను దేశసేవ చేయువారికి ఆతిథ్యమైనా యివ్వకుండజాలను. యిది కఠినచర్య తీసుకొనతగిన చర్య అయినయడల నేను అభ్యంతరము చెప్పజాలనని యీ నెల తే 22 ది వారి వద్దవ్రాసియిచ్చియుంటిని. తరువాత వారు తమరుపంపిన సస్పెండు ఆర్డరుయివ్వగా తీసుకుంటిని.

దేశసేవా దురంధరులగు సత్యాగ్రహులు తమ స్వలాభమును యెంతమాత్రము మనవలెగమనించక వారి సర్వస్వమును దేశముకొరకు ధారపోయుచున్నారు. ప్రాణములను దేశమునకాహుతిచేయుచున్నారు. మితిమీరిన భోగములనుభవించువారు వదలి దేశముకొరకు పడరానిపాట్లు పడుచున్నారు. యింత అంత అననేల. దేశసేవయే తమవృత్తిగాను వ్యాపారముగాను, భావించుచున్నారు. మనసోదరులు యిటువంటి త్యాగశీలురను తమవాకిట వస్తుపెట్టి యేమానవుడు భుజింపగలడు?

ఇట్టిపనులకే సస్పెండు చేయబడు ఆపదవి గౌరవకరముకాదని నాఅభిప్రాయము. యీపదవి గౌరవకరమైనదని తలంచుచుంటిని గాని యింతటి బానిసత్వపు పనిఅని యెన్నడునుతలచియుండలేదు. యీ విధముగా అగౌరవింపబడిన పదవి నందుండుట యుక్తముకాదని తోచినందున బుద్ధిపూర్వకముగా త్యజింప తలచి యీ రాజీనామాలేఖను వ్రాయుచున్నాను.

తనకిష్టమైనవారికి తిండిపెట్టుటకు కూడా స్వాతంత్ర్యములేని యీ నౌకరి నేనేకాదు. యే గ్రామమునసబు కూడా చేయజాలడని మీరు భావింపకుండుట కడుంగ శోచనీయము. గ్రామమేజస్ట్రీటు తమ వేతనములుతో జీవయాత్రకొనుపుచున్నారనిన్ని యెట్టి నిర్బంధములు చేసినను, యెట్లు గౌరవింపబడినను, వినువజాలక సహించెదరని తలచుచున్న తలంపును యీ రాజీనామా లేఖతోనైనను మార్పుచేసుకొందురని నమ్ముచున్నాను. యిట్టి స్వాతంత్ర్యములేని యీ వుద్యోగము యెంతమాత్రము చేయజాలక రాజీనామా యొసగుచున్నాను. గనుక తప్పక అంగీకరించ ప్రార్థన.

ఇట్లు విధేయుడు,
బి. వి. నారాయణరెడ్డి.

---

పాపం భూస్వాముల సంఘకార్యదర్శి చని పోయినాడండీ!

అయితే జమీందారుల కింకెవరు ఉపన్యాసాలు వ్రాసిస్తారు.

• • •

ఒకపల్లెటూరు విద్యార్థికుడు ఒకయింటికి నుండిన బెల్ కొట్టినాడు. లోపలినుండి సేవకుడు వచ్చి:—గంటెందుకు కొట్టినావు. పల్లె:—దానిమీద వ్రాసివుండెను.

# వశుబల ప్రజాపీడనముల విజయచిహ్నమే గాంధిటోపి!

అమెరికా మతాచార్యుడు హోమ్సు గారి ప్రబోధము.

"విశ్వశాంతి, విశ్వసోదరత్వములకు పాటుబడు వాడు గాంధి ఒక్కడే!"

న్యూయార్కు నగరమున పార్కు అవెన్యూలో ఒక పెద్ద చర్చిప్రార్థన సమయమునందు హోమ్సుగారను గొప్పమతప్రచారకుడు గాంధి టోపీనిధరించి ఇట్లు ఉపన్యసించిరి:—

దేవునికుమారుడు యిప్పుడిచటనే అవతరించియుండ దేవునిగూర్చియు, దేవుని కుమారుని పునరావిర్భావమునుగూర్చియు మీరేల వృథాచర్చించెదరు. గాంధి టోపి కిరస్తానులకు పవిత్రమైన సిలువ పతకముతో సమానమైన పునీతవస్తువు. ఏసు క్రీస్తు మరణావమానముల జయించిన అఖండ జయచిహ్నముగా ప్రాచీన క్రైస్తవులు శిలువను ధరించుచుండిరి. అటులనే నేడు గాంధి వశు[illegible] ప్రజాపీడనములను జయింపగలిగి[illegible] ఆ విజయచిహ్నముగా భారతీయులు 'గాంధిటోపీని ధరించుచున్నారు. సిలువవలె యీ టోపి కూడ ప్రపంచమున సర్వతోముఖవ్యాప్తినేల జెందరాదు.

## ప్రపంచోద్ధారకుడు.

ప్రపంచమున యిప్పుడు కోట్లకొలది మంది గాంధీమహాత్ముడే ఉద్ధారకుడని భావించుచున్నారు. క్రీస్తు తరువాత నాదిసూత్రములు విశ్వసోదరత్వము, విశ్వశాంతులను చాటగలిగినవాడు మహాత్ముడొక్కడే! మానవకోటిని తరింపజేయ గలిగినది ఇవి రెండు సూత్రములే. 2000 ఏండ్ల నాడు క్రీస్తుగలిలయినుండి సముద్రమునకు నడచినట్లు గాంధిజీ సముద్రమునుండి దండీవరమునకు నడచినాడు. నేడు గాంధీ ఉద్యమము విఫలమై మరణమును కూడ బొందవచ్చునుగాని, భవిష్యత్తున గాంధికి సంపూర్ణవిజయము చేకూరగలదు. ఇట్టి మహిమోజ్వల నాయకుడు ఇంతకుముందు అప్పుడు క్రీస్తుగా అవతరించి నేడు మరల గాంధిగా అవతరించినాడు.

1920 లో ఉద్యమము చౌరాచౌరా హత్యలచే విరమింపబడినది. కాని యీమారు అట్లు విరమింపబడదు. ఎట్టి కార్శ్యము తేగినను సంపూర్ణ స్వరాజ్యప్రాప్తి యగువరకు సత్యాగ్రహమును విడనాడకుండా మహాత్ముడు దీక్షబూనినాడు.

(వి వరల్డు.)

---

## మదరాసు వాలెంటీర్లకు శిక్ష.

మదరాసునందు 30 తేది 12 మంది వాలెంటీర్లు మూడు జట్లుగా నగరమున 144 వ ఉల్లంఘింప యత్నించ అరెస్టుచేయబడి 6 నెలల కఠినశిక్ష విధింపబడెనది.

## వేదారణ్యమున 130 అరెస్టులు.

వేదారణ్యమునందు క్యాంపునందుగల యావత్తుమంది 130 వాలెంటీర్లను అరెస్టుచేసిరి. అందు 96 మందిని విచారించి అందరికి ఒక్కొక సంవత్సరము కఠినశిక్ష విధింపబడెను.

## పార్సీవారి సానుభూతి.

బొంబాయిలో 20000 మంది పార్సీవారు గొప్ప సత్యాగ్రహ ఊరేగింపునుగావించి యీ ఉద్యమమునకు సహాయము చేయవలయునని ప్రబోధముగావించిరి. యీవార్తవిని నెటాలునందలి పార్సీలు సంతోషించిరి.

## హిందూదేశపు బెట్టిదమైన అరవు.

కలకత్తాయందు [illegible] మిషనరీగానుండిన హెర్బర్టు హెం[illegible] లండనులో ఒక సభయందు ఇట్లు ఉపన్యసించిరి:—తన స్వంత ఆత్మకు అనువైనవిధమున స్వాతంత్ర్యమును బొందుటకు నేడు భారతదేశము బిగ్గరగా కేకలిడుచున్నది. బ్రిటీషురాజ్యము ప్రాశ్చాత్య నాగరికతతోకూడ ప్రాచ్యదేశాశయములకు భిన్నమైన సామ్రాజ్యతృష్ణ, ధనికరోగము, స్వార్థపరమైన గర్వోన్నతులను భారతదేశమునకు గొనివచ్చినది. గాంధి రాజగోపాలచారి మొదలగు వారలు బ్రిటీషు సంబంధము తొలగినగాని యీఆపదలు పోవని భావించి ప్రయత్నించుచున్నారు. ప్రస్తుతి అందోళన ఎట్టిదైనను, బ్రిటీషురాజ్యమును ముఖ్యముగ ఠాగురు మొదలగువారలగూర్చి హైందవనాయకులు చేయు విమర్శ ఖండనములు యధార్థమైయున్నవి.

## వడాలదాడి 15000 మందిపాల్గొనుట.

తొలకరి వానవలన ఇకమీదట గుజరాతునందు ఉప్పుసత్యాగ్రహము విరమింపబడి పికెటింగు మొదలగునవి ప్రారంభింపబడును. అందుచే 31 తేది తుదిసారి వడాలకొఠారులపై దాడిసల్పిరి. 2000 మంది వాలెంటీర్లకు 13000 ప్రేక్షకులు సహాయమొసర్చిరి. దాడిఉదయము ప్రారంభింపబడి 1 గంటకు కాంగ్రెసువారు ఆజ్ఞాపించువరకు ప్రజ కొఠారులపై పోలీసును గప్పించుకొని పడుచూ ఉప్పును హరించుచుండిరి.

నలుముఖములా పోలీసువారు లాఠీలతో గుంపు చెదరగొట్టుచుండినను వారిని తప్పించుకొని పోవుచుండిరి.

ఇట్లు 150 మందికి గాయములు తగిలెను. ఇప్పటికి ఖయిదీగానున్న మణిలాల్ గాంధిగారును మరి కొందరు స్త్రీ వాలంటీర్లను అరెస్టుచేసి సాయంకాలము మరల వదలివేసిరి.

## దర్శనాదాడి.

దర్శనాయందు 84, 78 మంది గలిగిన రెండు జట్లుగా దాడిసల్పిరని పోలీసువారు లాఠీలతో తీవ్రముగాకొట్టిరి. 106 మంది గాయములతో ఆసుపత్రికి గొనిపోబడిరి. కొందరు నిస్పృహులై పడిపోయిరి.

## లక్నో స్త్రీ డిక్టేటరుకు శిక్ష.

లక్నోలో కాంగ్రెసు డిక్టేటరుగానుండిన మిత్రాపతిగారికి 6 మాసములు శిక్ష విధింపబడినది. ఆమె శిక్షను సంతోషముగా గ్రహించినది.

## సైనిక శాసన ధిక్కారము.

షోలాపూరునందు సైనిక శాసనానుగుణ్యముగ గాంధీటోపీ ధరించుట నిషేధింపబడుటచే కొందరు వాలెంటీర్లు సత్యాగ్రహమునలుప అచటికేగ క్షణములోనే వారిని నిరోధించి మరిమొక బండిలో తిరిగి పంపివేసిరి.

ఇచట ఒక సైనికోద్యోగి పడక గదిపైకప్పులో తగులబెట్టిరి. కాని అందుండిన ఒక గాంధిటోపీని దహనకీలలు విచిత్రముగ కాపాడిపోయిరి.

## మదరాసులో శిక్షలు.

మదరాసునందు 144 సెక్షనును ధిక్కరించుటకు మరి 5 గురు వాలెంటీర్లు అరెస్టు చేయబడిరి. ఇంతవరకు 3 గురు స్త్రీలతోకూడ నగరమున 56 మంది శిక్షింపబడిరి.

## దుర్గాబాయి సుబ్బమ్మగారికి శిక్ష.

దేశబాంధవి దువ్వూరు సుబ్బమ్మగారికి రాజమహేంద్రవరమున 6 నెలలు బిడెఖయిదు విధింపబడినది. 1921 లో యీమె ఒక సంవత్సర శిక్ష ననుభవించినది.

చత్రపురమునందు సరళాదేవి అను నామెకు ఉప్పు శాసనముక్రింద 6 నెలలు బిడెఖయిదు విధింపబడినది.

## బెంగాలు ఆర్డినెంసు ఫలితము.

క్రొత్తగా ప్రవేశపెట్టబడిన బెంగాలు ఆర్డినెంసుక్రింద వంగరాష్ట్రమున ఇంతవరకు 119 మంది అరెస్టు చేయబడియున్నారని సెన్ గారు కామన్సుసభలో నుడివిరి.

## మహాత్మునికి ఏకాంతవాసము.

యీమధ్య యరవాడజెయిలులో గాంధీజీని సందర్శించిన మథురాదాస్ త్రికంజీగారు మహాత్ముని ఇతరులతో కలియనీయక ఏకాంతముగ నుంచుచున్నారనియు ఇది వారికి మానసికముగను, శారీరకముగన అరిష్టదాయకమని వ్రాయుచున్నారు.

## వేదారణ్యం అరెస్టులు.

వేదారణ్యమునందు మరల అచటనుండిన వాలెంటీర్లనందరిని షుమారు 128 మందిని అరెస్టు చేసి అందరికి శిక్ష విధింపబడినది.

జమీందారీ రైతు

8—6—1930

ఆదివారము.

# జమీందార్లు-ఇన్‌కంట్యాక్సు.

మొదట పుట్టిన విధానమునకు ఎట్టిమార్పుగాని జరుగనిది జమీందార్ల ప్రభుత్వమునకు చెల్లించుకప్పమునందు మాత్రమే! చెరువులు దేవమాతృకములై యుండి, ఏగ్రామమునకుగాని పదియెకరములకుపైన మాగాణి లేక-వరుంబడి మూడు,అంకెలకుమీరని స్థితిలో జమీందారు ప్రభుత్వమునకు -ఒసంగ నిర్ణయింపబడిన పేషుకస్సు భూమిసస్య శ్యామలమైన యీనాలలో కూడ కదల్పబడకయున్నది.

సస్యాభివృద్ధులచే జమీను ఆదాయము హెచ్చినను దీనికితగిన లాభము ప్రభుత్వమునకు చెందక అభివృద్ధి అవకాశములు అపహరింపబడుచున్నవి. ఇక రైతుస్థితి జమీందారు లాభానుగుణ్యముగ పెంచబడినదా అనిన మృగ్యము పైన బొక్కసము నిండి భారవంతమైన ధనరాసి రైతుకివయిక ఉపేక్షకు తద్వారా దుర్భరస్థితికి హేతుభూతమై భూస్వాముల దుర్వ్యయమునకు, దౌష్ట్యమునకు సాయపడుచున్నది.

దీనికి ఉదాహరణముగ వేంకటగిరి సంస్థానమును పరికింపుడు. షుమారు నాలుగున్నర లక్షల పేషుకస్తుల జమీను రెవెన్యూ ఒకలంకెముత్తములో ఉండినప్పుడు నిర్ణయింపబడినది. అటుతర్వాత ప్రతిగ్రామములోను ఆయకట్టు అభివృద్ధి నొందినది. కొన్నిచోట్ల శిస్తులు హెచ్చింపబడినవి. బాలాజీరావుదివానుకు ముందు ఇది 12 లక్షలకు ప్రాకినది. రావుగారి పాలనము నిజముగ సంస్థానమునకు లాభమును గూర్చినది. నగరికి తెలియకుండా గ్రామస్థులనుభవించుచుండినవి వేలకొలది ఎకరములు లెక్కలలోనికివచ్చినవి. జమీను వరుంబడిని రాజాగారికప్పలకు జాలినట్లు 18 లక్షలకు పెంపొందచేసినారు. రాజాగారికి లాభం ఎదిగిందేగాని సర్కారు లాభం ఘనీభవించుకొనిపోయి ఎదగలేదు. ఇదిచట్టముప్రసాదించిన జమీందారులకువరము. రైతులపైనెట్టిన అభిశాపము. ఈహెచ్చిన ధనములో శతాంశమైనను రైతుఅభివృద్ధికి వాసన జూపిన మ్రగ్గుచున్న వారికి ఊరట!

ఈపరిస్థితులకు వంగరాష్ట్రీమున ప్రభుత్వ భిషగ్వరులు నూతనౌషధమును కనుగొనినారు. పేరొకచో ప్రచురించిన వార్తప్రకారము ఒక జమీందారుకు ఇన్‌కంట్యాక్సువిధింపబడినది. యీజమీందారుని పర్మనెంటుగా సెటిల్మెంటు అయిన ఎస్టేటు ఆదాయముపై యిపుడు ఇన్‌కంట్యాక్సు విధించబడినది. భూస్వామి నూతన సూత్రానికి అవకాశమివ్వకుండుటకు జమీందారీలోకమునంతకు మేలుగూర్చను ప్రీవికౌన్సిల్ వరకు కేసును ఎక్కించినారు కానీ, అదృష్టవశమున జమీందారుని వాదము భగ్నమైపోయినది. జమీను [illegible] ఆదాయములందు-ప్రభుత్వమున[illegible]ముగానైనను శాశ్వతము చట్టము ఒసంగకున్నను దానివరుంబడి మీద సుంకమును విధించరాదని ఎందును నిర్ణయింపబడి యుండలేదు. కావున ఇతరులవలె జమీందారులుగూడ ఇన్‌కంట్యాక్సుకు బాధ్యులని న్యాయమూర్తులు అభిప్రాయపడి అత్యంతప్రధానమైన ఒక నిర్ణయమునుగావించిరి. దీనిని ప్రతిరాష్ట్రప్రభుత్వమును గమనించదగియున్నది. చెన్నరాష్ట్రీమున ప్రతిభూస్వామి యొక్క ఆదాయముగూడ ఎదిగియున్నది. ప్రభుత్వ ఆదాయము యీసూత్రానుగుణ్యముగ కొంత హెచ్చుగలదు. ఇతరపన్నులభారము కొంతతగ్గగలదు! కాని దీనివలన రైతుకు ఎట్టిలాభముగాని చేకూరుటలేదు. ప్రభుత్వము తమబొక్కసమునే నింపుకొనుటకు జూడక జమీందారీరైతు స్థితినిగూడ యోచించుటమేలు. జమీందారునిబలవంతపరచి రైతుస్థితిబాగుపరచుట ప్రభుత్వధర్మము. జమీందారు కొంతధనమును జమీను అభివృద్ధికి వ్యయపరచిన ఇన్‌కంట్యాక్సులో కొంతతగ్గగలదు. దీనినిసర్కారువారు, జమీందారులు సమాలోచించవలసియున్నది! ఈపోరులో రైతుకు ఒక ముక్కదొరికిన అదే పదివేలు!

---

పాటియాలా విచారణ రాను రాను విషమస్థితిని దాల్చుచున్నది. మహారాజు తనకు అనుకూలముగ పేర్కొన్న అధికారినే రాజప్రతినిధి విచారణాధికారిగా నియమించుటయు అరిష్టమునకు ప్రాతిపదిక, దానికిదోడు రహస్యవిచారణము సంస్థానప్రజలకు సంబంధించిన వివిధసంస్థలు యీవిచారణను బహిష్కరించినవి. కొందరు అకాలీలు సిమ్లాకు బోయి వైస్రాయిదగ్గరకు రాయబారము వెడల ప్రభుత్వము ఆజట్లనునిరోధించినది. తప్పించుకొని యెవరును సిమ్లాకుపోగా రాజప్రతినిధి నిరుత్సాహముగ ప్రత్యుత్తర మొసంగిరి. ధర్మయుక్తపరులగు ఇర్విను ప్రభువులకు ఇది తగియుండలేదు! ఇండూరు, భరతపూరు సంస్థానాధిపుల తప్పిదముల కనుగొని పదభ్రష్టులకేసిన వారేల నేడుహర్షనీయమైన మార్గము నవలంభించుట లేదో సుబోధకమగుటలేదు. డాక్టరు ఆనిబిసెంటమ్మగారు చిన్న లండనులో భాషించుచు తప్పున్న పాటియాలా రాజును క్రిందకు ద్రోయవలయుననుచున్నది! సంస్థానాధిపులు రౌండుటేబిల్ సమావేశమునకు ఆహుతపడుచున్న యీతరుణమున పట్టువిడువక న్యాయమును గలిగించుకొనవలసి యున్నది.

---

## నెల్లూరులో నిర్బంధ పరంపర.

### నాయకులకు శిక్షలు.

వివిధ గ్రామములలో తాటిచెట్ల నరుకుట.

నెల్లూరుమండలమున యింతవరకు 120 మంది అరెస్టు చేయబడియున్నారు. అనగా ఒక్కవారములో 100 అరెస్టులు జరినవి.

నాయకులకు శిక్ష.

నెల్లూరు మండల నాయకులు ఓరుగంటి వెంకటసుబ్బయ్య, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు రాళ్ళపల్లి రామసుబ్బయ్య, ధనికులు ఉద్యమాభిమానులు మేనకూరు సీతారామిరెడ్డి గారలకు 4 నెలలు శిక్షయును విధింపబడినది.

గెలల నరికినవారికి శిక్ష.

తాటిగెలల నరికినందులకు క్రొత్త పంగల్లు వాస్తవ్యులు క్రింది వారికి 8½ నెలల శిక్షవిధింపబడినది.

1. శెట్టా కొండయ్య, 2. శవగలు రామలింగయ్య, 3. బెజవాడ రామచంద్రయ్య, 4. మురారిశెట్టి లక్ష్మయ్య, 5. కొండా నారపనాయుడు 6 చక్కా బుచ్చి కొండయ్యగారలు.

క్రింది పెదపుత్తేడు వారికిగూడ 8½ నెలల శిక్ష విధింపబడినది:—

1. తుంగా సుందరరామిరెడ్డి, 2. పెనుబల్లి వెంకటరెడ్డి, 3. వేమిరెడ్డి రమణారెడ్డి, 4. మలుచూరు సుబ్బరామిరెడ్డి, 5. యిందూరు పెంచెలురెడ్డిగార్లు.

నెల్లూరు మండలమున

**120 అరెస్టులు.**

ఒకవారములో

**100 నిర్బంధములు.**

అరెస్టులు—నోటీసులు.

రాపూరులో చింతలపల్లి లక్ష్మీనరసింహ మొదలగువారు 12 మంది అరెస్టు చేయబడిరి.

దామరమడుగులో కాటంరెడ్డి పేరారెడ్డి మొదలగువారు 10 మంది గూడూరులో దేశిరెడ్డి సుబ్బరామిరెడ్డి అరెస్టు చేయబడిరి.

మనుమూరులో ఒకమారు 15 మందిని మరునాడు మునసబు వెంకట సుబ్బారెడ్డి మొదలగు మరి 11 మందిని అరెస్టుజేసిరి.

ఆ గ్రామముననే మరి 7 అరెస్టు జేసి సాయంకాలము వదలిరి.

మైపాడు గంగిపట్నమువారు 10 మంది రిమాండులో నున్నారు.

వేమూరు లక్ష్మయ్య, కావా సుబ్బరావు, నూకలపాటి వెంకటపతిరెడ్డి వంటిపాటి సుబ్బరామిరెడ్డిగారలకు నోటీసులందజేయబడియున్నవి.

మోపూరులో రేబాల శంకరరెడ్డి రిమాండులో ఉంచబడి విచారింపబడుచున్నారు.

అను దినము ప్రతిగ్రామములోను గెలలు కోసివేయబడుచున్నవి. ఇచ్చట ఉద్యమము నిర్బంధముచే బలసిపోవుచున్నది.

---

# 15000 మంది పాల్గొన్న వడాలాదాడి.

మహమ్మదీయుల—పార్సీల సానుభూతి ప్రోత్సాహములు.

"శ్రీనివాసశాస్త్రి మితవాది అగుచో అతివాదులెట్లుందురు"

## గోగులపల్లి ఆచారిగారికి 108 శెక్షను

వేదారణ్యమున మొత్తపు శిక్షలు.

పోలంగి నెల్లూరులో కాల్పులు.

మదరాసువద్దగల సత్యాగ్రహ శిబిరమగు పోలంగినెల్లూరునందు 144 సెక్షనును ఉల్లంఘించుటకు ఒక సభ గావింపబడినది. పోలీసు సభను ఆపమనగా అట్లు చేయనందువలన తుపాకుల ప్రేల్చిరి. 20 మందికి గాయములు తగిలినవి.

కావలిలో హరతాళము.

కావలివాస్తవ్యులు శ్రీ మాలకూరు రాఘవులు శెట్టిగారికి 1 సంవత్సర శిక్ష విధించినందులకుగా కావలియందు 1 తేది శాంతియుతమైన సంపూర్ణ హరతాళము జరిగినది.

వాలంటీర్లకు ఆశ్రయమిస్తే!

నెల్లూరు సత్యాగ్రహ కేంద్రము గోగులపల్లె యందు వాలంటీర్లకు స్వగృహమున సమస్త వసతులనుకూర్చిన వుదయగిరి అనంతాచార్యులకు 10 శెక్షను క్రింద నోటీసు జారీచేయబడియున్నది. విచారణ 8 తేది జరుగును.

చిక్కాలివారి శిక్ష.

మల్లాది వేంకటకృష్ణయ్యశర్మ మొదలగు 8 గురు సత్యాగ్రహులకు ఆరేసి నెలలు విడికైదు విధింపబడినది.

విశాఖపట్నమునందలి 13 వాలంటీర్లకు గూడ ఆరేసి నెలలు శిక్ష విధింపబడినది.

నెల్లూరు వాలంటీర్లకు జరిమానా.

నెల్లూరు వాలంటీర్లు యర్రంరెడ్డి కోదండరామరెడ్డి, నాగూరు శేషారెడ్డి, కాటంరెడ్డి లచ్చారెడ్డిగారలు ఉప్పుసమ్మనుకు హాజరుగానందున రు. 50 లు జరిమానా ఒక్కొక్కరికి విధించిరి.

అభయంకరుగారికి శిక్ష.

సి. పి. మహారాష్ట్ర నాయకులు బారిష్టరు అభయంకరుగారు విచారింపబడి 2 సంవత్సరములు కఠినశిక్ష, రు. 1500 లు జరిమానా, కట్టనిచో మరి 6 నెలలు శిక్ష, విధింపబడినది.

బీరారు నాయకుడు వామనరావు జోషిగారికిగూడ జరిమానాతోగూడ 3½ సంవత్సరముల కఠిన శిక్ష, విధింపబడినది.

జార్జిపట ఉత్సవము.

నెల్లూరునందు కొందరు పెద్దలు చాటున నుండి సార్వభౌముని పట్టపుత్సవము గావించిరి. సుమారు 300 మంది ఆదిఆంధ్రులు ... పాల్గొని శాంతముగా జరిపిరి. క్రైస్తవులు ... హాలయందు వీరు సభను జరిపిరి.

మహమ్మదీయుల భూరి ప్రోత్సాహము.

బొంబాయిలో సత్యాగ్రహమునందు చేరవలయునని ప్రోత్సహించుటకై మహమ్మదీయులు ఒక బ్రహ్మాండమైన ఉత్సవమును జరిపిరి. ప్రజ ఒకటై ఉత్సాహపూరితమైనది. ఆనతి ఎస్ప్లనేడు మైదానమున ఒక పెద్ద సభ జరుపబడినది. అందు జమయత్ ఉలేమా తీర్మానము ప్రకారము మహమ్మదీయులందరు సత్యాగ్రహమున చేరవలయుననియు, బ్రిటిషు వస్తు బహిష్కారమును గావింపవలయుననియు, శాసన సభల బహిష్కరించి కాంగ్రెసుకు విశ్వాసపాత్రులని యుండ తీర్మానములు గావించిరి.

గాంధీజీ ఆర్థికాశయములు.

సి. ఎఫ్. ఆండ్రూసుగారు అస్పృశ్యతయందు భారతీయ సమస్యనుగూర్చి విద్యార్థులకు ఒక ఉపన్యాసము గావించి అందు మహాత్ముని ఆర్థికాశయములనుగూర్చిగూడ నుడివిరి.

ఇతనే మితవాది అయితే!

గౌ. వి. ఎస్. శ్రీనివాసశాస్త్రిగారు భారత సమస్యనుగూర్చి పార్లమెంటు సభ్యులకు ఉపన్యసించినప్పుడు శ్రోతలు, అభిప్రాయములకు వారు ముగ్ధులైపోయిరి. ఉపన్యాసమును బ్రాడ్ కాస్టు చేయవలయునని కొందరు అభిప్రాయపడిరి. ఒక కన్సర్‌వేటివ్ సభ్యుడు ఉపన్యాసము విని "ఇతనే గాన మితవాదులలో ఒకడైన ఇక అతివాదు లెట్లుందురు." అని ఆశ్చర్యపడినారు.

---

## వార్తావాహిని.

సార్వభౌముని అస్వస్థత.

జార్జి సార్వభౌములకు మరల యూరా... సంబంధమైన నొప్పులు గన్పించినవి. ... ప్రమాదమైనవిగావు. రెండు మూడు దినముల ... వారి సంపూర్ణముగ విశ్రాంతిపరిచిరి. యిప్పుడు సంపూర్ణారోగ్యము ననుభవించుచున్నారు.

సైమను నివేదిక వెల.

సైమను నివేదిక రెండు భాగములుగా ప్రచు

తీసుకొనెను. ప్రతి సంవత్సరము 7 షిలింగులు (2-1-0) అగుచుని నాయున్న ... చెల్లించుటకు ఒప్పుకొనిరి.

## అసెంబ్లీ సమావేశము.

అసెంబ్లీ వేసవి సమావేశము జూలై నెల 7 తేది ప్రారంభింపబడునని తెలియుచున్నది. అప్పుడు ఇర్విన్ ప్రభువు వారిచే ప్రకటనము గావించెదరట.

## వైమానికుడు వెల్లిన స్నేహితునితో మాట్లాడుట.

ప్రొఫెసర్ వాకారోర్మాక్ అను ఐర్లండు శాస్త్రజ్ఞుడు అమెరికా పశ్చిమతీరమున లాస్ ఏంజల్సు పట్టణమున ఒక విమానములో తిరుగుచు అట్లాంటికు సముద్రముపైని కెల్లిక్ నగరమునకుల స్నేహితునితో 10 నిమిషములు నిస్తంత్రి టెలిఫోను ద్వారా సంభాషణములు గావించెను.

## గ్రామోద్యోగుల రాజీనామాలు.

కొటపోలూరు గ్రామ మునసబు బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు తమ పదవిని వదలుకొనుటకై వారితో పాటుగా క్రింది గ్రామ మునసబులు కరణములు రాజీనామా ఇచ్చిరి. ఇంకను చాలమంది ఇట్లు గావించనున్నారని మాకు వ్రాయుచున్నారు.

నాదెళ్లవారి కండ్రిగ:—

బద్దెపూడి వెంగారెడ్డి—మునసబు.

కరణం వెంకట్రామయ్య—కరణం

మన్నెమనపాడు:—

తనమాల మునుస్వామిరెడ్డి—మునసబు.

కరణం శ్రీనివాసయ్య—కరణం

ఆరాకు:—

పాశెం వెంకటనారాయణరెడ్డి—మునసబు.

కోటపోలూరు:—

మునసబు యింతకుముందే వదలుకొనిరి.

పత్తిపాటి సుబ్బారామయ్య—కరణం.

## పాటియాలా విచారణ.—సిక్కులసత్యాగ్రహము.

వైస్రాయి నియమించిన విచారణపట్ల అసమ్మతిని తెలుపుటకు కొందరు సిక్కులు సిమ్లానుండి కాల్కమండి మార్గమధ్యమున రెండు మూడు చోట్ల రైలుని నిరోధించిరి. కొందరు తప్పించుకొని సిమ్లాకు పోవ సందర్శన మొసగుటకు వైస్రాయి నిరాకరించిరి.

## పెషావరులో మరల కాల్పులు.

పెషావరులో కాబూలీ గేటుదగ్గర ఒక సైనికుడు తన తుపాకిని తుడుచుకొనుచుండ ప్రమాదవశమున పట్టించియుండిన తుపాకి ప్రేలి 2 బిడ్డలను చంపి కల్లిని తీవ్రముగ గాయపరచినది. అందుమీదట గుంపుగూడి సైనికులపై బడబోవ వారు తుపాకులు కాల్చిరి. 7 గురు చనిపోయిరి. 9 గురుకు దెబ్బలు తగిలినవి. నగరము శాంతించినది.

## లాహోరు కుట్ర కేసు—అప్రూవరు తిరుగుబాటు.

లాహోరు కుట్రకేసు విచారణయందు రాంప్రసాదను అప్రూవరు ఎదురుతిరిగి క్రిందికోర్టులో జాలంధరు పోలీసు తన వాఙ్మూలమును సృష్టించిరని జడ్జీలవిరువకు నుడివినాడు.

## మరియొక వైమానికుని బహుమతి.

ఆగాఖానుగారు ఏకాకిగా నాలుగు వారములలో భారతదేశమునుండి ఆఫ్రికాలోని కేప్ టవునుకు విమానయాత్ర గావించిన భారతీయునికి 500 పౌనుల బహుమతి నొసంగెదనని ప్రకటించిరి.

## పత్రికా సంపాదకుని శిక్ష.

కలకత్తాయందు ప్రకటింపబడు వంగవార పత్రిక స్వాధీనతా సంపాదకుడు రత్నేశ్వర చక్రవర్తిగారికి రాజద్రోహ నేరముక్రింద 2 ఏండ్లు కఠిన శిక్ష విధింపబడినది.

## రంగూను అల్లరులు.

పనివారిమధ్య జరిగిన యూపోరాటము చాల తీవ్రరూపమును దాల్చినది. తెలుగువారే విశేషముగ బాధితులైరి. 2500 మంది తెలుగు కూలీలు స్వదేశమునకు ప్రయాణమైరి. కొన్ని వందల మంది చనిపోయిరి.

## రైలు ప్రమాదము.

ప్యారిస్‌నుండి మార్సెల్సునకుపోవు ఎక్స్‌ప్రెస్ బండి పట్టాలుతొలగి క్రిందపడినది. 8 మంది చనిపోయిరి. 15 మందికి చావుదెబ్బలు తగిలినవి.

## సామ్రాజ్య పత్రికా మహాసభ.

బ్రిటిషు సామ్రాజ్య పత్రికా మహాసభ లండనులో మేజర్ ఆస్టర్ గారి అధ్యక్షతక్రింద జరిగినది. ప్రధాని మాక్డోనాల్డు, వెడ్జివుడ్ బెన్ గారలు భారత సమస్యలనుగూర్చి అచట సంభాషించిరి.

## స్టీమరు తగులబడుట.

మ్యాగ్లీనానదియందు ప్రయాణము గావించుచుండిన ఒక స్టీమరు బాయిలరు బద్దలై స్టీమరు నిప్పంటుకొని వెంటనే మునిగిపోయినది. మంటలో 40 మంది కాలిపోయిరి.

## ప్రొఫెసరును చంపిన విద్యార్థి.

కేంబ్రిడ్జియందు పాట్సు అను విద్యార్థి అలెగ్జాండర్ ఉల్లెస్టాక్ అను ఆచార్యుని రాత్రి పరుండియుండగా కాల్చిచంపి ఆత్మహత్య గావించుకొనెను.

## ప్రభుత్వ బిరుదములు.

సార్వభౌముని జన్మదినోత్సవ బిరుదములలో సర్ లాల్ ప్రైయసుగారికి కె. సి. ఎస్. ఐ. అను బిరుద మొసంగబడినది. మదరాసులో ఎ. రత్నసామిగారికి సి. ఐ. ఇ. గా. ఎ. రామస్వామి మొదలియార్ గారికి దివాన్ బహద్దూర్, న్యాయమూర్తి కృష్ణగారికి సర్, పబ్లిక్ సర్వీసు అధిపతి పింజల సుబ్రహ్మణ్యంశెట్టిగారికి రావుసాహెబు బిరుదము లొసంగబడినవి. యీసారి మదరాసు ముస్లిం వారొక్కరికిట్లు బిరుదములన్నియు అధికార వర్గమునకే లభించినవి. అందుచే అధికారులకు అంత ప్రోత్సాహకరముగాలేదు.

---

# జమీందార్లపై ఇన్కం ట్యాక్సు విధించవచ్చును!

## ప్రీవీకౌన్సిలునందు ఒక నూతన తీర్పు.

---

పర్మనెంటుగా సెటిల్ అయిపోయిన ఎస్టేటుల మీద వచ్చిన వరుంబడిపై ఇన్‌కంటాక్సును విధింపవలయునా అను చాల ప్రధానమైన అంశము యీ మధ్య జరిగిన ఒక ప్రీవీ కౌన్సిల్ తీర్పునందు పరిష్కరింపబడినది.

## ఒక బెంగాలు జమీందారు కేసు.

పై విషయమై వంగరాష్ట్రమున పర్మనెంటుగా సెటిల్ అయిన గౌరీపూరు జమీందారుగారు రాజా ప్రభాతచంద్రబరువాగారికి మన సార్వభౌములకు జరిగిన కేసు ప్రీవీకౌన్సిలు అపీలునందు జమీందారు కేసు డిస్మిసు చేస్తూ న్యాయమూర్తులు యిట్లు నుడివిరి:—

ఇన్‌కంట్యాక్సు విధించరాదని శాసనములో లేదు.

1793 సంవత్సరపు బెంగాలు రెగ్యులేషను జమీను అభివృద్ధి ఫలితముల సంపూర్ణముగ ప్రభుత్వజోక్యములేక అనుభవించుటకు హామీయిచ్చియున్నను యీ అభివృద్ధివలన జమా (పేషకస్తు) ను హెచ్చించుటకు హక్కు లేకున్నను జమీందారీమీద వచ్చు వరుంబడిపై భవిష్యత్తునందు ఏ విధమైన నూతన పన్ను విధించరాదను నిర్ణయము శాసనమున లేదు. గావున జమీందారులు ఇన్‌కంటాక్సునకు బాధ్యులు అని చెప్పిరి.

కేసులో ఖర్చులసంగతి ప్రస్తావించబడలేదు.

---

పసుగాలి గాలిప్రాయములు.

## కల్పిత ఎరువులు— ప్రభుత్వ బాధ్యత.

ఈ ఎరువులు చాలచోట్ల హానికరము లగుచున్నవి.

ఆంధ్రదేశపు భూములకు కల్పిత యెరువు లెంతవరకు పనిచేయునో వ్యవసాయ శాఖవారు పరిశోధనలు చేసి రైతుల కింతవరకును తెలిపియుండలేదు. కాని కల్పితయెరువుల వ్యాపారము చేయు కంపెనీల వారు వానిని వాడిన చాల లాభములు కలుగునని రైతులకు ఆశపెట్టియుండుటచే క్రమముగ నవి ప్రచారములోనికి వచ్చుట కారంభించెను. అందలి లాభాలాభములను గుర్తించి తెలిపినవారుగాని విన్నవారుగాని కనిపింపరు. అందుచే రైతాంగమునకు నష్టము కలిగియున్నట్లు మాకు రైతులు కొందరు వచించియున్నారు. కల్పిత యెరువులయందలి మంచిచెడ్డలను నిర్ణయించుటకు వ్యవసాయ శాఖవారి కంటె యుక్తులు మరియొకరుండరు కాని వారిందులో తగినంత కృషి చేయకపోవుట చాలసంతాపకరము. మా యుద్దేశము ప్రకారము ఆంధ్రదేశమునకు కల్పిత యెరువులను వాడవలసిన యవసరమే కనిపింపదు. అదియునుగాక మన రైతులు బీదలగుటచే వారొక యెరువుకిందనే డబ్బును పెట్టజాలరు. సేంద్రియ పదార్థము వేయకుండ నెట్టి కల్పితయెరువును వేసినను భూముల కింతమాత్రమును పనిచేయవు. ఇది కేవలము మా యభిప్రాయమే కాదు. మేమీవిషయమై యనుభవజ్ఞులగు రైతులతోను శాస్త్రజ్ఞులతోను చర్చింపగ వారును మా యభిప్రాయముతో నేకీభవించి యుండిరి. భూములకు వేసినప్పుడు ప్రత్యక్షముగ జరుగుచున్న దానినిబట్టియే పై యభిప్రాయము కలదు. సేంద్రియపదార్థము వేయక ఎరువుమాత్రము వేసినచో రైతున కెక్కడను లాభము వచ్చి యుండలేదు. దానితో చేర్చి వేసినందువలన కొంత ప్రయోజనముండిన యుండవచ్చును. ఆంధ్రదేశమునందు సేంద్రియపదార్థము దొరకుటకు వీలు లేకపోలేదు. ప్రతి ప్రాంతమునందును సేంద్రియపదార్థములనిచ్చు రొట్ట పెరుగును. జనము, వెంపలి, పిల్లిపెసర, జీలుగ, బొబ్బర మున్నగు రొట్ట సస్యములు మనదేశమునందు పెరుగని భూములు లేనేలేవు. ఆరొట్టను పెంచి భూమిలో కుళ్ళనిచ్చినప్పుడు సస్యాహారమునకు కావలసిన సేంద్రియపదార్థము పుష్కలముగ లభించగలదు. కల్పితయెరువులను కొనుటకంటె రొట్టసస్యముల విత్తనములను కొనుట చాల మేలు. నిత్యకృత్యమునందు వ్యవసాయదారునకు పొలమునందలి పశువులవలన కావలసినంత యెరువు లభించుచునేయున్నది కాని రైతు తన యజాగ్రత్తవలన దానిని వ్యర్థము చేసికొనుచు వ్యయమును, ప్రయాసకరమును నిరుపయోగమునగు వానికొరకు ప్రాకులాడుచుండుట బాగుండలేదు. సేంద్రియ పదార్థము లేని ఎరువు భూమికి ఒంటబట్టదు. సూక్ష్మజీవులవలననే కదా భూమియందు సారము యేర్పడుచుండును. కావున వాని యుత్పత్తియు ప్రాణధర్మము ననుసరింపక మానదు. కేవలమొక కల్పిత యెరువునందా ధర్మము ననుసరించి భూమియందు జీవకోటి పెరుగు స్థితియుండి నట్లు కన్పింపదు. అన్నము లేని పప్పు, కూర, యూరగాయవలెనే సేంద్రియ పదార్థము లేని యెరువును భూమికి పనికి వచ్చుటలేదు. రైతులకిది తెలియక చాల నష్టము పొందిరి. వారికీజ్ఞానమును ప్రకటించుట వ్యవసాయ శాఖవారికి విధాయకము.

చెరకుతోటలకు కల్పిత ఎరువును వేయ బెల్లముగట్టినపుడు పాకము చెడి ఎందుకును పనికిరాకుండపోయెను. రామచంద్రపురము తాలూకాలో నిట్లు జరిగియుండెను. తణుకు తాలూకాయందొక గ్రామమునందు ఎరువుల కంపెనీవారి ఏజంటు తన మిడిమిడిజ్ఞానమునుబట్టి చెప్పిన మాటనమ్మి రైతు ఎరువును అరటితోటకు వేయగ వేరుపైకితన్ని జొట్లు పెట్టినను పనిచేయక గాలికి చెట్లన్నియు కూలిపోయెను. చెట్లుమాత్రము ఏపుగనే పెరిగియుండెను. కాని భూమిమీదనిలిచి గెలలనియ్యనందున దానివలన ప్రయోజనము డబ్బుదండుగేగాని వేరేమియు కనిపింపదు. దానిప్రక్కనే మామూలు ఎరువు వేసిన అరటితోట కెట్టికష్టమును లేక సలక్షణముగనుండి గాలికి పడక గెలలు ముదురుటకు వీలుకలిగియుండెను, ఇట్టివెన్నియో నష్టములు రైతులకు లభించియుండెను. పరిపాలనములకు కొన్నిచోట్ల చేయుగా బంగారమువంటి భూములు చవుడుదేరిపోయెను. కల్పిత ఎరువుల వలన నష్టపోయిన రైతాంగపు గోలను విన లేకుండనుంటిమి. వారిగోల యరణ్యరోదనమునై పోవుచున్నది. మార్టేరు ఫారములో నిరువనుండియే పరిశోధన ప్రారంభించిరి. అయిన సంవత్సరములకుగాని అందలి ఫలితములు తేలవు. రైతుకు రాతగిన నష్టమునాతడు నిదివరకే వచ్చియుండెను. ఎరువులను పరీక్షించకుండ బజారులలో విక్రయింప నిచ్చుట చాల ప్రమాదకరమైన పని. వ్యవసాయశాఖ వారి యుపేక్షవలన ఆకంపెనీల సాహసమునకు ప్రోత్సాహము కలిగించెను. కంపెనీలు ఎరువుల యమ్మకమును, డబ్బులాభమును చూచుకొనునుగాని రైతుక్షేమము నాలోచింపవు. వారమ్ము ఎరువుల మంచిచెడ్డలను గురించి వ్యవసాయ శాఖవారు తమ యభిప్రాయమును ప్రకటించి పత్రికలు రైతులకు పంచిపెట్టింపవలసినదని కోరుచున్నాము. లేనియెడల రైతు లింకను నష్టపోగలరు. రైతులు [illegible] పడి కల్పితయెరువులను కొనుట మానుకొనవలెను.

రైతు పత్రిక.

## కోటపోలూరు వార్తలు.

### తాలూకాబోర్డు ఎన్నికలు.

ఈనెల తే 26 ది అత్తివరం సర్కిల్ (వెంకటగిరి తాలూకాబోర్డు యిలాకా)కు మెంబరుగాయుండిన పేలచ్చూరు రాఘవరెడ్డికి ఖాళీఅయినందున్న ఆస్థానమునకు పాలచ్చూరు రాఘవరెడ్డి, మేనకూరు మీరాస్వామిరెడ్డి, పున్నేపల్లి వెంకటసుబ్బారామయ్య, బద్దెపూడి చెంగారెడ్డిగారలు పోటీచేయుచున్నారు. జూను 18 న్ని యెలక్షను జరుగును. గడచిన నెల తే 30 ది వెంకటగిరి తాలూకాబోర్డు యిలాకా తడనర్కిలుకు మెంబరుగా యుండిన కటారినేని- కల్యాణరావుగారికి ఖాళీఅయినందున మరల ఆస్థానమునకు పోటీలేకుండా యేకగ్రీవముగా బద్దెపూడి పేరారెడ్డిగారు యెన్నుకోబడిరి.

### గ్రామోద్యోగుల రాజీనామాలు.

గ్రామమునసబు[illegible] నలుగురు

కరణములు ముగ్గురు యిప్పటివరకు రాజీనామా యిచ్చినందున జానుకిస్తీ వసూలు నిద్రపోతూయున్నది. యీ గ్రామాలలో యింకా కొందరుకూడా రాజీనామాయిచ్చెదరని తెలియుచున్నది. అట్లయినయెడల యింకాచాలా యిబ్బంది కలుగునని తలచుచున్నారు. (వెంకటగిరి జమీందారుగారి సాగుబడి లెఖలు వసూలు వగైరాలకు)

వెంకటగిరి తాలూకాబోర్డు మీటింగు.

జూన్ నెలలో వెంకటగిరి తాలూకా బోర్డు మీటింగు శ్రీహరికోటలో జరుగునట్లు తెలియుచున్నది.

ఎలెక్షనులు-రాజాగారిజోక్యము.

అత్తివరం సర్కిల్ యెలక్షన్ విషయంలో కొందరు మేము రాజాగారి పార్టీ వారముగనుక మాకే వోట్ల నివ్వవలసినదని వోటర్లకు చెప్పుచున్నారట. కానరాజాగారు యీవిషయములో యిప్పటివరకు తటస్థులుగా యున్నారని తెలియుచున్నది.

స్వకీయ విలేఖరి.

## నవ్వు పువ్వులు.

ఉపాధ్యాయుడు:—(కోపముతో నిలుచుండి) క్లాసులో అందరూ వట్టిరాళ్ళే! అందులో వకి వెధవ ఎవరో లేచి నిలబడండి.

ఒకడు లేచెను.

ఉపా:—ధైర్యంగా నిలబడినందుకు నాకు చాలా సంతోషం.

బాలుడు:—కాదండీ—మీరొక్కరే నిలబడి యుండుటం చూడలేక తోడు నిలిచినా.

• • •

ప్రయాణానికి ముందుగా చెప్పుడూ నాకు జల్బుచేస్తుంటుందండి.

అయితే ఇంకొకరోజు ముందు బయలు దేరరాదా!

• • •

ఆయన ఒక పుస్తకం మాదిరి మాట్లాడు తాడయ్యా.

అయితే దానిమాదిరే సులభంగా మూసి వేయవచ్చునా?

• • •

పెద్దమనిషి దుస్తులలో వుండినాయన వక రాసులో మరియొక్క పెద్దమనిషికి దారిచూపి ఇనాంకొరకు చేయిచాచాడు.

ఆయన:—నాకుసాముద్రికం తెలియదండీ-అని దాటిపోయాడు.

పెంపుడు చిలుక వూరకే అరుస్తుంటే యజమానురాలు:—

ఇకఅరిస్తే యీకలన్నీ పెరికివేస్తానన్నది.

కొంతసేపటికి పనివుండి బట్టతల ఆయన లోపలికివచ్చాడు.

చిలుక:—ఆయన చాలాఅల్లరి చేసినట్లున్నదే!

† † †

ఒకాయన తన మోటారు కారు అమోఘ్యతను చాటుతూ—.

గత 18 మాసాలుగా రిపేర్లకుగా ఒక్క దమ్మిడీకూడ నేను యివ్వలేదండి.

వింటుడినాయన:—అవును రిపేరుచేసిన వాడు అట్లేచెప్పినాడు.

• • •

డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుగారికి ఒకబోర్డు పాఠశాలనుండి డెస్కుటూబ్యాలుల ఇండెంటు పలుమారు వచ్చెను.

ప్రెసిడెంటు:—ఏమండీ గ్లాసులు వూరకే పగిలి పోతుంటే ఇత్తడిడెస్కుటూబ్యాలులు చేయించితే కష్టంతీరదూ.

• • •

ఆ జమీందారు రెండుకయ్యా మనుష్యులు లేకున్నా ఊరకే మోటారు పోరకయిస్తాడు.

మరియొకడు:—మరేమిలేదు అక్కడ నిలుచున్న సార్జంటు తిరిగిచూస్తే పెట్యాటు పెట్టును.


భూమండలమునకు దీనిమూలముననే రోగవిమోచనముకలదు. శరీరములోనికి ద్రావకము యెక్కించనక్కరలేదు.

నిమిషమునకే గొప్పగుణము. ఇంతవరకు యిట్టి ఔషధరాజము లేదు.

పూచీ-(ఆంధ్రులకు)-పూచీ

మరణాసన్నరోగిని రూఢిగా జీవింపచేయును పూచీ.

5 తులములకు తక్కువ పంపుటకు వీలులేదు

ఇంజక్షన్ లేహ్యం. (రిజష్టర్డు.)

60 సంవత్సరములలోపు స్త్రీకి గర్భోత్పత్తి కలుగును. పూచీ

40 దినములకు సరిపడు 5 తు॥ డబ్బీ రూ 40—0—0.

ఎట్టి రోగము పుట్టినకష్టదశలోనుండినను దివ్యమగు శక్తినిచ్చి రోగములనుమాపి, తంతములనిల్పునట్టి ఘనౌషధము. ప్రపంచములో యిట్టి మహోత్కృష్ట ఔషధ మెవరిచేతను తయారుచేయబడి యుండలేదు. పటాటోప ప్రకటనలనుగాంచి మోసపోయిన వారు దివ్యౌషధముల కృతీకరించుటవల్ల గొప్పచిక్కుల నొందెదరు. క్షయరోగములు, శల్లు, వ్రణములు, సవాయి, సెగజాడ్యములు, మూర్ఛ, పిచ్చి, చెవుడు, మకూచీకములు, వాటి అంగవైకల్యములు, గ్రుడ్డి, నపుంసకత్వము, రోగములు చెప్పినట్లు నివారణచెందును. గ్యారంటీ, వేలకువేలు వ్యయపరచి నూతనముగా తయారుచేయబడినది. నిమిషమున కొకసారి రోగిని మంచిస్థితిలోనికి తెచ్చును. పూచీగా ఒక్క మోతాదుకే మంచిగుణము. జర్మనీ, జపాను, ఇంగ్లండు, అమెరికా, యిటలీ, టర్కీ, గ్రీసు, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, ఆఫ్రికా ఇతర మహాదేశములందున్న వైద్యశాస్త్రవేత్తలు దీని నిర్మాణ రహస్య మెరుంగరు. ఆంధ్ర మండలమునందు మా చేతనే తయారుచేయబడినది. దీనికి మేమే యాజమాన్యము. దీని గొప్పశక్తికి మేము మిక్కిలి గర్వించు చున్నాము. ఔషధము తాకినంతన మీరోగము కుదురనిచో మీసొమ్ము మీకు నిరాక్షేపణగా తిరిగి పంపించెదము. వివరములకు రు. 0—2—0 లు స్టాంపులను, కేట్లాగునకు 1—0—0 న్ని పంపించవలెను ఆర్డరుతో పాటు సొమ్మున్నూ రోగియొక్క ఫొటో పటమును, పంపించవలెను. అనేకులు ఏజన్సీయడని వ్రాయుచున్నారు. వారిక్రింద నిబంధనలు గమనించవలెను. మదరాసు రాజధానిలోవారు రు 300 లును, యితర రాజధానీవారు రు 500 లను ధరావతు చెల్లింపవలెను. వీరికి ఏజన్సీ యీయబడును. ఇంకను ఏజన్సీ వివరములు కోరువారు రు 1—8—0 లు టిపాల బిళ్లలను పంపించవలెను.

విద్యుచ్ఛక్తి కిరణములు యిందు నూతనముగా మిళితము చేయబడియున్నవి. చర్మమూడుటలు, పుంటి, వంకరబేరు పోయిన ముక్కు మరల వచ్చుటలు దీనివల్లనే జరిగినవి.

ది జర్మన్ ఇంజెక్షన్ లేహ్య మానుఫేక్చరింగు కంపెని, (రిజష్టర్డు.)

వృద్ధగౌతమి, గాడిలంక, ముమ్మిడివరంపోస్టు. (ఈస్టు గోదావరిజిల్లా.

(మ.రా) 5 తులములకు తక్కువపంపబడదు


సంపాదకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటరామానాయుడు. శారదా ముద్రాక్షరశాలలో ముద్రింపబడినది నెల్లూరు.